ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఉదయం
10-1-1975
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 61
సం 70
టులు : 4
వెల : 25 పైసలు

సౌదన శుక్రసంజీవిని

ప్రతి తాలూకా కేంద్రంలోను, బస్తీలోనూ సూపర్ బజార్ల ఏర్పాటు: మంత్రి బత్తెన వెల్లడి

(స్వీయ విలేఖరి)

విశాఖపట్నం, జనవరి 12: ప్రతి తాలూకా కేంద్రంలోను, ఏజెన్సీలు అంతగుమించిన కనీభాగిల ప్రతి బస్తీలోను సూపర్ బజార్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ బత్తెన సుబ్బారావు ఇక్కడ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల సహకార సంఘాలతో ఒక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన జరుగుతున్నట్లు దీనికి ప్రారంభ పెట్టుబడి కోటి రూపాయలుగా ఉండగలదని, దీనికి జీవితబీమా సంస్థ 5 కోట్లు అప్పు యివ్వగల అవకాశాలు కలవని కూడా ఆంధ్రపత్రిక విలేఖరికి మంత్రి తెలియజేశారు. జిల్లా సర్వాల సహకార సంఘాల రాష్ట్రంలో 5000 వరకు కలవన్నారు.

ఇప్పటి సహకార చట్టానికి కొన్ని సవరణలు చేసే శాసనసభ సమావేశంలో ప్రతిపాదించబడనున్నట్లు, అయిన వెల్లడించారు. సహకార సంఘాలకు ఇప్పుడు ప్రతి మూడేళ్ల కొకసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక నుంచి ఆయిదేళ్లకొకసారి జరిగే ఏర్పాటు ఈ సవరణల ద్వారా చేయదలిచారు. ఈ సవరణలన్నిటిని సహకారోద్యమ నిపుణులు సలహాలపొందదలుచుకున్నారు.

సహకార సంఘాలలో దుర్వినియోగం కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టేటట్లు తాను అభిప్రాయపడుతున్నట్లు చెప్పారు.

ఇకనుంచి జిల్లాసహకార సహకార బ్యాంకులు, సహకార సంఘాలు ఎప్పుడూ పద్ధతిగా అప్పులు ఇస్తగలవని మంత్రి సూచించారు.

విశాఖపట్నం సూపర్‌బజార్ డైరెక్టర్ల బోర్డు ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉంది. తిరిగి ఎన్నికలు జరిగేవరకు దీనికి ఒక సలహా సంఘం ఏర్పాటు చేయగలదని మంత్రి సూచించారు.

బీహార్ డాక్టర్ల సమ్మె విరమణకై రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చలు

పాట్నా, జనవరి 12: బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నేడు పాట్నా వైద్య కళాశాల శస్త్ర చికిత్స విభాగం అధిపతి డాక్టరు ఆర్. పి. సిన్హాతోనూ, ప్రముఖ కర్తయాలజిస్ట్ డాక్టరు ఎ. కె. ఎస్. సిన్హాతోనూ చర్చలు జరిపారు. రాష్ట్రంలో 3000 మంది ప్రభుత్వ డాక్టర్లు జరుపుతున్న సమ్మెను విరమింపచేసే ప్రయత్నంగా యీ చర్చలు జరిగాయి.

చర్చలు తరువాత శ్రీ గఫూర్ విలేఖరులతో ప్రసంగిస్తూ, ప్రభుత్వ డాక్టర్ల స్కేళ్ల విషయంలోనూ, డాక్టర్ల ప్రమోషన్ల విషయంలోనూ, డాక్టర్ల ప్రమోషన్ల విషయంలోనూ వారి కోర్కెలను పరిశీలించటానికి ప్రభుత్వం అంగీకరించినట్లు తెలిపారు.

ఢిల్లీ, జనవరి 12: ఢిల్లీకి సుమారు 396 కిలోమీటర్ల దూరంలోని ప్రాంతం కేంద్రంగా స్వల్పంగా భూమి కంపించినట్లు నిన్న ఇక్కడ రికార్డు చేయబడింది.

భారత్—మారిషస్‌ల మధ్య ఆర్థిక ఒప్పందంపై ఈనెల 9న న్యూఢిల్లీలో సంతకాలు జరిగిన దృశ్యం. భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, మారిషస్ ప్రధాని శ్రీ రాంగూలమ్, సంతకాలు చేస్తున్న భారత్ ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, మారిషస్ ప్రణాళిక మంత్రి శ్రీ జగత్‌సింగ్ ప్రభృతులను ఈ చిత్రంలో చూడవచ్చు.

హైద్రాబాద్ వివిధ ప్రాంతాలు: ముఖ్యమంత్రి తనిఖీ: అభివృద్ధికి సూచనలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 12: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శనివేల ఉదయం హైదరాబాద్‌లో వివిధ ప్రాంతాలను దర్శించి అక్కడి రస్తాలు, పారిశుద్ధ్యము, పేదల గృహవసతి, నీటిసౌకర్యము, మురుగు పారుదల ముస్సగు వసతులగూర్చి తనిఖీ చేశారు. ఆయన వెంట, పురపాలక సంఘ శాఖామంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు, మంత్రి శ్రీ ఎన్. వెంకటరామిరెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ బి. ఎన్. మోక్షగుండం, శ్రీ ఎం. ఎం. హసీన్, శాసన సభ్యులు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ, శ్రీ సయ్యద్‌హసన్, శ్రీ సుల్తాన్ సలాఉద్దీన్ ఒవైసీ, శ్రీ షఫీ—ఉర్—రహమాన్ శాసనమండలి సభ్యులు శ్రీ అజాం—యూసఫ్ శ్రీమతి రోడా మిస్త్రీ, నగరపాలక సంఘ ప్రత్యేకాధికారి శ్రీ నరేంద్రలాఖర్, డిప్టీకమిషనర్ శ్రీ డి. పురుషోత్తమరావు, చీఫ్‌ఇంజినీర్ శ్రీ వారం పురపాలక సంఘాధికారులు ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

నగరంలోని వివిధ ప్రాంతాలను దర్శించాక ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు దార్మినార్ వద్ద సభలో మాట్లాడుతూ రాబోయే అభివృద్ధికి కేంద్రం కోటి రూపాయలు మంజూరు చేస్తూ నిన్ననే ఉత్తరం పంపించిందనీ దానితో పాటవట్టుం, ఇతర మెదక బడిన ప్రాంతాలా బాగు చేయగలమని చెప్పారు.

16 మందికి ఆంధ్ర బ్యాంకువారు ఇచ్చిన ఋణంతో ఆటోరిక్షాలను ముఖ్యమంత్రి పంపిణీచేశారు. శ్రీ సయ్యద్‌హసన్ చాలా సేపు సంతోషంగా నిర్లక్ష్యం చేయబడిన పాతబస్తీని ముఖ్యమంత్రి సందర్శించి, వృద్ధ హసన్ స్మారకానికి ధన్యవాదాలు తెల్పారు.

ముఖ్యమంత్రి బృందం మొదట నాంపల్లి స్టేషన్‌కి ఎదురుగాఉన్న అడ్డాకర్రుపేలిన స్థలాన్ని చూచారు. అక్కడ వాటినిమిత్తం కొందరు ప్రక్కగా కొన్ని అంతస్తుల భవనాన్ని కట్టి ఆ దాట భూగర్భంలో సుడుగుదొడ్డి సౌకర్యం, పైన ఒక ఉద్యానవనాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ముఖ్యమంత్రికి చెప్పారు. తరువాత సిద్ధిఅంబర్ బజార్ ప్రక్కన రోడ్డుపై జరిగిన అక్రమణలను తీసివేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

తర్వాత సయాపుల్ మీదుగా పాలరాళ్ల జంగ్ మ్యూజియం లస్తాపై నుంచి ఫతుల్ ముల్క్ మురికివాడలో బకటిస్థల ఎకరాల స్థలంలో 5వేల నేల రూపాయలలో 400 మందికి ఏర్పాటు సౌకర్యం కలిగించే పోటును ముఖ్యమంత్రి చూచారు.

మీర్‌ఆలంమండి పెద్ద లోకు వ్యాపారం జరిగే మీర్ ఆలంమండిని ముఖ్యమంత్రి చూశారు. దానిని విస్తరింపజేసి లోపలకు నానాలానాలు లేకుండా సరియైన రీతిగా ఉంచేట్లు చేయాలని కూడా సూచించారు.

తర్వాత దుర్భర పరిస్థితులలో నివసిస్తున్న గంగానగర్, చంద్రనగర్ వాసులను ముఖ్యమంత్రి మరి శాఖ రు. గంగానగర్‌లో 113 వేల రూపాయలతోను, చంద్రనగర్‌లో

మిగతా 3 వ పేజీలో

భాగ్యలక్ష్మి రెండవ డ్రా ఫలితాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 12: ఆంధ్రప్రదేశ్ భాగ్యలక్ష్మి రెండవ డ్రా నేడిక్కడ ఫతేమైదాన్ ఇండోర్ స్టేడియంలో జరిగింది. మొదటి బహుమతి రూ 1 లక్ష "ఏ" సిరీస్‌లోని 471997 నంబరు గల టికెట్‌కు లభించింది. డ్రాను శ్రీ ఏ. బి. రాజు (ఎం ఎ అధ్యక్షతన గల సంఘం పర్యవేక్షించింది

"ఏ" సిరీస్‌లో రెండు రెండవ బహుమతులు (ఒక్కొక్కటి రూ. 10 వేలు) 962530, 938337 నంబరు గల టికెట్లకు లభించాయి.

బి. సిరీస్‌లో రూ. ఒక లక్ష బహుమతి 469347 నంబరు గల టికెట్‌కు లభించింది. ఒక్కొక్కటి రూ. పది వేల రెండు రెండవ బహుమతులు 700025, 340716 నంబర్లు గల టికెట్లకు లభించాయి.

ఎ. బి. సిరీస్‌లో రూ. వేయి చొప్పున బహుమతులు పది ఉన్నాయి.

డ్రా జరిగిన ప్రదేశం జనంతో కిటకిటలాడిపోయింది.

కాంగ్రెసు పార్టీకి 13 మంది ఎం.ఎల్.ఏ.లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 12: 13 మంది శాసన సభ్యులను కాంగ్రెసు పక్షంలో చేర్చుకోవటానికి కాంగ్రెసు అధ్యక్షులు అనుమతించినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇవ్వేళ పత్రికల వారికి చెప్పారు. ఎంతకొంతమందిని శాసన సభ సమావేశాలలోపు కాంగ్రెసు పక్షంలో చెర్చుకోవటమపుడుండు ముఖ్యమంత్రి అన్నారు.

కాంగ్రెసుపక్షంలో చేర్చుకొన్నవారి పేర్లు సర్వశ్రీ కె. వి. కె. సత్యనారాయణ, చిలకల అంజనేయులు, డి. కోదండేశ్వరరావు, జి. నాగిరెడ్డి, డి. రంగారావు, కె. నారాయణస్వామి, సి. నారాయణరెడ్డి, ఎస్. వెంకటయ్య, డాక్టర్ కె. సర్వకధరరావు, కె.రామచంద్రరావు, జి.భూపతి, జి. వెంకట నరసయ్య, కె. జితేంద్రరెడ్డి ఇలా వరకు ఏ దిమందిని కాంగ్రెస్ పక్షంలో చేర్చుకొని వున్నారు.

ఆగస్టులో శాసనసభ సమావేశాలు మొదలయ్యే వరకు కాంగ్రెసుపార్టీ బలం 288 సభ్యులు ఉన్న సభలో 218గా ఉంది. తర్వాత ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెసు విజయం పొందటం, ఇప్పుడు 13 మంది ఇండిపెండెంట్లను చేర్చుకోవడం వల్ల పార్టీ బలం 234కు పెరిగింది.

విశాఖ, వరంగల్ జిల్లాలలో 24 గురు అరెస్టు: రు. 5 లక్షలు విలువ గంజాయి స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 12: ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఎక్సయిజ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, సి. బి. డి. నెర పరిశోధక విభాగం సిబ్బంది ఈ నెల 3 నుంచి 10 వరకు వరంగల్, విశాఖపట్టణం జిల్లాలలో భారీయెత్తున జరిపిన దాడులలో గంజాయి ఎండంచేవారు, రవాణా చేసేవారు, నిల్వ చేసేవారిని 24 మందిని అరెస్టు చేశారు రు 5 లక్షలు విలువ గల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో 20 క్వింటాల్సుకు పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ జిల్లాలో చిక్‌కోడ్, తడ్కపల్లి, బల్వాల్, ఉప్పరగూడ, తండా ధర్మారం, ఎర్రబెల్లి, పురుషోత్తమగూడెం గ్రామాలలోను, విశాఖపట్టణం జిల్లాలో దేవరపల్లి, బాలపండి, జయంతిపురం, అప్పలరాజుపురం, దబ్బలపాలెం, చిన్నగోడ గ్రామాలలో జరిపిన దాడులలో యీ అరెస్టులు జరిగాయి.

గంజాయిని పెద్ద పట్టణాలకు దొంగ రవాణా చేసి, గుప్తధనాన్ని సంపాదిస్తున్నారు. ఈ దొంగ రవాణాదార్లను కూడా అంతరంగిక భద్రతా చట్టం క్రింద తీసుకు రావలసిన అవసరాన్ని గురించి అధికారులు ఆలోచిస్తున్నారు.

శాల్యూట్ 4 తో సోయుజ్ 17 అనుసంధానం

మాస్కో, జనవరి 12: రష్యా ప్రయోగించిన సోయుజ—17 అంతరిక్ష నౌక నేడు శాల్యూట్—4 అంతరిక్ష పరిశోధనాలయంతో అనుసంధానం జరిపిందని మాస్కో రేడియో నేడు ప్రసారం చేసింది.

సోయుజ—17 లో ఇద్దరు వ్యోమగాములు గంబరేవ్, గ్రెచ్‌కోలు ప్రయాణం చేశారు.

రష్యన్ వ్యోమగాములు రెండు దశలలో యీ అనుసంధాన కార్యక్రమాన్ని నిర్వహించారని మాస్కో రేడియో వివరించింది.

రష్యా ప్రయోగించిన శాల్యూట్—4 తో అనుసంధానం చేయటానికై యిద్దరు వ్యోమగాములను నేడు సోయుజ్ — 17 ఉపగ్రహంతో పంపించారు. అనుసంధానం తరువాత శాల్యూట్—4 లో శాస్త్రవేత్తలు అనేకరోజులు పరిశ్రమించగలరని తెలుస్తున్నది.

అలెక్సీగుబరేవ్, గ్రిగరీ గ్రెచ్‌కోవ్‌లు ఉపగ్రహంలో ప్రయాణం చేస్తున్నారు.

రెండవ ఇన్నింగ్స్‌లో భారత్‌కు 4 వికెట్లకు 85 పరుగులు

మద్రాసు, జనవరి 12: భారత, వెస్టిండీస్‌ల మధ్య ఇక్కడ జరుగుతున్న నాల్గవ క్రికెట్ టెస్టులో రెండవ రోజుగా నేడు ఆట ముగిసే సమయానికి భారత్ రెండవ ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్ల నష్టానికి 85 పరుగులు తీసింది

ఇంజినీర్ 28, సోల్కార్15, మంకడ్ 20, పటౌడీ నాలుగు పరుగులు తీశారు. విశ్వనాథ్ (పది పరుగులు) ప్రసన్న అవుట్ కాకుండా వున్నారు

అంతకు ముందు వెస్టిండీస్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 192 పరుగులుచేసి అంతా అవుటయ్యారు. భారత్ జట్టు తమ మొదట ఇన్నింగ్స్‌లో 190 పరుగులు చేసింది.

వెస్టిండీస్ జట్టు 192 కు ఆలౌట్

మద్రాసు, జనవరి 12: భారత వెస్టిండీస్ క్రికెట్ టెస్టుల్లో ఇక్కడ జరుగుతున్న నాల్గవ టెస్ట్ వాటో నేటి మధ్యాహ్నం వెస్టిండీస్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 192 పరుగులు ఆలవుట్ అయ్యారు. భారత్ బ్యాట్స్‌మెన్లు ప్రతిభావంతంగా బౌలింగ్ చేశారు ప్రసన్న 5 వికెట్లను, బేడీ 3 వికెట్లను, చంద్రశేఖర్ ఒక వికెట్‌ను తీసుకున్నారు

నాల్గవ టెస్టు పోటీలో నేడు భోజన విరామ సమయానికి వెస్టిండీస్ జట్టు అయిదు వికెట్లు పోగొట్టుకుని 130 పరుగులు చేసింది. భారత్ స్పిన్ బౌలర్లు గాటికి వెస్టిండీస్ ఆటగాళ్లలో ఎవరు నిలువలేక పోయ్యారని చెప్పవచ్చు. అయితే అందరికంటే చిన్నవాడు, కొత్తగా టెస్ట్ పోటీలో పాల్గొంటున్న వివన్ రిచర్డ్స్ మటుకు చక్కగా ఆడి 50 పరుగులు చేశాడు.

స్కోరు వివరాలు: భారత మొదటి ఇన్నింగ్స్ 190. వెస్ట్ ఇండీస్ మొదటి ఇన్నింగ్స్—ఫ్రెడ్రిక్స్—14, గ్రీనిడ్జ్—14, కాలిచరన్—17, హెయిన్స్—0, రిచర్డ్స్—50, లాయిడ్—39, ముర్రే—8, జాలియన్—2, బాయిడ్—0, గిబ్స్—0, (అవుట్ కాలేదు) రాబర్ట్స్—17, ఎక్స్‌ట్రాలు—17. మొత్తం 192.

బవులింగ్ వివరాలు: భువారి—6—0—25—1, పటౌడీలాల్—2—0—7—0, ప్రసన్న 23—6—70—3. బేడీ— 19—7—40—3, చంద్రశేఖర్ — 9—2—1—33—1.

న్యూఢిల్లీ, జనవరి 12: ఢిల్లీ పోలీసులు ఎన్న సహోదారాలో "విద్యుత్తరహిత నీలఉత్పత్తి కర్మాగారాన్ని" కనుగొన్నారు. 20 దొంగ నాణెలను వశపరచుకొన్నారు.

— ఒక వ్యక్తి నుంచి పదిమందిని అరెస్టు చేశారు. ఈ ముఠా రోజుకు 100 నాణెలు పొందుపరచి 50 పైసల నాణెలను ఆయాలు చేసి చెలామణి చేస్తున్నట్లు [illegible]

దేవాదాయ మంత్రి రాజీనామా వ్యవహారం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 12: దేవాదాయ శాఖామంత్రి రాజా శ్రీ సాగి సూర్యనారాయణరాజు తమకు పంపిన రాజీనామా లేఖను, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుణ్ణద్వారా పంపిన లేఖను, రెండింటినీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న సాయంత్రం దేవాదాయ శాఖామంత్రి సమక్షంలోనే గ్రీన్‌లాండ్స్‌లో దింపి బుట్టలో పారవేశారు. మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి కూడా వారి సమక్షంలోవున్నారు.

మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి దేవాదాయ మంత్రిని నిన్న సాయంత్రం ముఖ్యమంత్రి బసకు తీసుకువెళ్లారు. తొందరపాటుకు దేవాదాయ శాఖ మంత్రి తమ విచారాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది.

దేవాదాయ మంత్రి కోరిన ప్రకారం ఆయనపై కొందరు తీవ్ర అమ్మకం నందర్భంలో చేసిన ఆరోపణలను ముఖ్యమంత్రి విచారిస్తానని చెప్పారు. దేవాదాయ మంత్రి నిన్న గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో తమ స్వగ్రామానికి వెళ్లారు. ఆయన తమ్ముడు విశాఖ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ సాగి సీతారామరాజు నేడు ముఖ్యమంత్రి దర్శనం చేసుకున్నారు.

దేవాదాయశాఖ మంత్రి రాజీనామాను గూర్చి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆలోచించడానికి కూడా గత నాలుగు రోజులుగా తీరిక లేకుండా వున్నారు.

ముఖ్యమంత్రి పాలకొల్లు వెడుతుండగా, ఆయన పత్రికాధికారి శ్రీ పి. సీతాపతి మంత్రి తమ రాజీనామా లేఖను అందజేశారు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కూడా తమ రాజీనామా లేఖను ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కిచ్చారు. ఆలేఖను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును నిలదీసి కోరుతూ పంపించారు.

ఈ విషయంలో ఎవ్వరూ తొందరపడే దోరణికనిపించలేదు. దేవాదాయ శాఖామంత్రిని ఆయన సహచరులు కొందరు తొందరపడ్డారని సందర్శించినట్లు, అనుకుంటున్నారు. శ్రీ సూర్యనారాయణరాజు నిన్న ప్రధాన మంత్రి శ్రీ ఇందిరాగాంధీ సమావేశంలో దిగివస్తున్నను, పదవి నిష్క్రియమను కూడా విమానాశ్రయానికి వచ్చి ప్రధానికి పుష్పహారం సమర్పించారు.

ఆయన పటమ్ చెర్వు కూడా వెళ్లారు. అక్కడి విశేషాలు చూడడానికి ప్రధానమంత్రి ముఖ్యమంత్రి వెడుతున్న బస్సు దగ్గర నిలబడి వున్న దేవాదాయ మంత్రిని ముఖ్యమంత్రి "బస్సు ఎక్కండి. కింద నిలబడ్డారేం" అని ఆయనను బస్సులో ఎక్కించారు [illegible]

అమ్మ వేశారని ఆయన సంజాయిషీ యిచ్చారు. సాంఘిక సంక్షేమ మంత్రిని ఏమీసంజాయిషీ అడగలేదని దేవాదాయ మంత్రికి గుర్రుగా వుంటున్నది.

విశాఖ జిల్లాలో కాంగ్రెస్ తమ వల్లనే వున్నదని దేవాదాయ మంత్రి భావించడమే కాక, తమదే పై చేయిగా వుండాలని కోరుతూనే వున్నారు. ముఖ్యమంత్రి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆ జిల్లాలో సంగుర్తి కలుపుకోవాలనే దోరణితో వ్యవహరిస్తున్నారని అది దేవాదాయ మంత్రికి యిష్టం లేదని అంటున్నారు.

దేవాదాయ మంత్రి అఖిలభారత కాంగ్రెస్ కార్యకర్తల్ని అజీజ్ ఇమాంకు కూడా తాము సాంఘిక సంక్షేమ మంత్రి పై చేసిన ఆరోపణ విచారణ చేసుకుని తప్పు వున్నవారిని శిక్షించమని కోరారట.

ఇంతకూ తామే వెంగళరావు, వెంగళరావే తామా అనే మాదిరిలో భావిస్తూ వచ్చిన దేవాదాయమంత్రికి తమ అంతస్తు తెలిసి వచ్చినందువల్ల, జిల్లాలో దేవాదాయమంత్రి అనుచరులే గాక ఇతరులను కూడా స్థానము పట్టూ పుస్తందువల్ల కేవలమూ ఆయన ఇష్టం ప్రకారమే వ్యవహారాలు జరుగుతూ వుస్తుందువల్ల, ముఖ్యమంత్రికి మంత్రితదనికి తమ రాజీనామా లేఖను పంపించారని కొందరు అంటున్నారు.

కొంతకాలంగా తమ శాఖలో వ్యవహారాలన్నీ తమకు తెలియకుండా జరుగుతున్నవని దేవాదాయ మంత్రి బాధపడుతూ వచ్చారని, తమ జిల్లా తుమ్మపాల చక్కెర కర్మాగారం

(మిగతా 3వ పేజీలో)

భారత్, బహరీన్ మధ్య విస్తృత సంబంధాలు: సమిష్టి ప్రకటన సూచన

న్యూఢిల్లీ, జనవరి 12: భారత—బహరీన్ దేశాలు తమ మధ్య సంబంధాలు విస్తృతం అవుతూంటుం పట్ల, హితదేశంలో తమ ఉమ్మడి హక్కులను పునరుద్ధరించుకోనేందుకు పోరాటం సాగిస్తున్న పాలస్తీనా ప్రజలకు ఏకైక ప్రతినిధిగా పాలస్తీనా విమోచనోద్యమాన్ని గుర్తించడం పట్ల నిన్న సంతృప్తి వ్యక్తపరిచారు.

బహరీన్ విదేశాంగమంత్రి శ్రీ షేక్ మహమ్మద్‌బిన్ ముబారక్ అల్ ఖలీఫా భారత దేశంలో జరిపిన అయిదు రోజుల పర్యటన అంతంలో వెలువడిన సమిష్టి ప్రకటన ఈ విషయం పేర్కొన్నది. ప్రపంచ శాంతికి ఇంకా ముప్పు కలిగిస్తున్న పశ్చిమాసియా సంక్షోభం పరిష్కారమైనంత త్వరగా పరిష్కారం కావాలని ఉభయ దేశాలు పిలుపు ఇచ్చాయి.

విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఆహ్వానంపై షేక్ ఖలీఫా భారత దేశాన్ని సందర్శించారు.

వచ్చేనెలలో భుట్టో అమెరికా యాత్ర: ఆయుధ సరఫరాలు తిరిగి పొందే ప్రయత్నం

న్యూయార్క్, జనవరి 12: పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ జెడ్. ఏ. భుట్టో వచ్చే నెల ప్రారంభంలో అమెరికా వెళ్లినప్పుడు తమ దేశానికి అమెరికా ఆయుధ సరఫరాల పునరుద్ధరణకై మళ్లీ ప్రయత్నించగలరని ఇక్కడ అందిన వార్తలను బట్టి తెలుస్తోంది.

శ్రీ రిచర్డ్ నిక్సన్ స్థానే, శ్రీ జెరాల్డ్ ఫోర్డ్ అమెరికా అధ్యక్ష పదవిలోకి వచ్చిన తరువాత తొలిసారిగా శ్రీ భుట్టో ఫిబ్రవరి 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు అమెరికాలో పర్యటించడానికి వెడుతున్నారు.

గతంలో అమెరికా నుంచి మారణాయుధాలు కొరికప్పుడు చేసిన వాదాలనే శ్రీ భుట్టో మళ్లీ చేయవచ్చునని అంటున్నారు. భారత దేశం అణుశక్తి సాధనాన్ని పరీక్షించిందనీ, భారత్, అఫ్గనిస్తాన్ దేశాలకు సోవియట్ యూనియన్ నుంచి ఆయుధాలు లభిస్తున్నవనీ, బలూచిస్తాన్‌లో గిరిజన పరిస్థితి ఆందోళన కలిగిస్తున్నదనీ శ్రీ భుట్టో పునరుచ్చరణ చేయవచ్చు.

అంతేకాక పాకిస్తాన్ వద్ద ఉన్న టాంకులు, విమానాలు, ఆయుధాలకు కాలదోషం పట్టిందనీ, వాటిస్థానే కొత్తవాటిని సమకూర్చవలసి బాధ్యత అమెరికాకు కలదనీ కూడా శ్రీ భుట్టో వాదించవచ్చు.

అమెరికానుంచి పాకిస్తాన్ ఆయుధ సరఫరాలు పొందవలసిన అవసరతను నిరూపించడానికి అమెరికా పత్రికా సంపాదకులను విదేశీ ఖరులను కలుసుకోవాలని తాను ఆయన్నాడు తున్నట్లు కూడా శ్రీ భుట్టో తెలియజేశారు.

శ్రీ భుట్టో అమెరికా అధ్యక్షుడు శ్రీ ఫోర్డ్‌ను, విదేశాంగమంత్రి డా. కిసింజర్‌ను కలుసుకోవడమే కాక అమెరికన్ కాంగ్రెస్‌ను నాయకులను కలుసుకోవడానికి కూడా ప్రయత్నించవచ్చు.

గ్రామోద్యోగుల సమ్మె సమంజసం కాదు: మున్సబుల సంఘ నాయకుల వివరణ

విజయవాడ, జనవరి 12: ప్రస్తుతం గ్రామోద్యోగుల సంఘంవారు తలపెట్టిన సమ్మె సమంజసమైనదిగా కనిపించదని, లోగడ రెండు సార్లయినా ప్రత్యక్ష సాధనకుదిగి కార్యసాధన లేకనే విరమించారని ఆంధ్ర రాష్ట్ర గ్రామ మునసబుల సంఘంఅధ్యక్షులు శ్రీ పి. అంకమ్మ చౌదరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బలహీనవర్గాలకు సహాయ పడాలనే సంకల్పంతో ప్రభుత్వం అభివృద్ధి పథకాలు అమలు పరుస్తున్న తరుణంలో సమ్మెకు ప్రేరేపించడం విచారకరమన్నారు. ఏడవ తేదీనుండి 10 వ తేదీవరకు సూటికి 90 మంది గ్రామ మున్సబులు లాండ్రు రెవిన్యూ వసూలు చేశారని లక్షల మొత్తం యిచ్చారు కూడా చేశారని పేర్కొన్నారు.

ఇప్పటికయినా పరిస్థితిని గమనించి సమ్మె విరమించాలని, గ్రామమున్సబులు సమ్మెలో పాల్గొనరాదని శ్రీ అంకమ్మ చౌదరి విజ్ఞప్తి చేశారు.

జనవరి ఏడవతేదీనుంచి రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘంవారు చేస్తున్న సమ్మె సమంజసమైనదిగా కాదని గ్రామ మున్సబులు, గ్రామ వౌకరులు అందు పాల్గొనరాదని కృష్ణాజిల్లా గ్రామ మున్సబుల సంఘం అధ్యక్షులు రాష్ట్ర సంఘ, సౌజన్య సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. ఎ. ఆర్. అప్పారావు చౌదరి విజ్ఞప్తి చేస్తున్నారు.

కృష్ణాజిల్లాలో పదిశాతం గ్రామోద్యోగులు కూడా దస్త్రాలు అప్పగించలేదని, 90 శాతం గ్రామ మున్సబులు ప్రభుత్వ విధి నిర్వహణలో పాల్గొంటున్నారని తమకు సమాచారం చేరినట్లు ఆయన తెలియజేస్తున్నారు.

గ్రామోద్యోగుల ఉద్యమం: నర్సారావుపేటలో

నర్సారావుపేట, జనవరి 12: గుంటూరులో జరుపబడిన రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం ఆదేశానుసారం 7—1—75 నుండి నర్సారావుపేట ఏరియా గ్రామోద్యోగులు సమ్మెలో పాల్గొన్నట్లుగా గ్రామోద్యోగుసంఘం గౌరవ కార్యదర్శి శ్రీ పాపరాజు వెంకటనారాయణ తెలియచేస్తున్నారు.

సత్తెనపల్లి తాలూకాలో

సత్తెనపల్లి, జనవరి 12: సత్తెనపల్లి తాలూకా గ్రామోద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. రికార్డులు తాలూకా లాండ్ రికార్డు శ్రీ వెంకటరత్నంగారికి అప్పగించుటకు నిర్ణయించారు.

ఆత్మకూరు తాలూకాలో

నెల్లూరు, జనవరి 12: నెల్లూరుజిల్లా ఆత్మకూరు తాలూకా 248 గ్రామోద్యోగులు సమ్మె నోటీసును తమ కార్యదర్శి శ్రీ ఎమ్. వి. సుబ్బారావు ద్వారా ఆత్మకూరు తాసిల్దార్ శ్రీ పి. సుబ్బారావు కు అందజేశారు.

తమిళనాడులో కాంట్రాక్టు టూరిస్ట్ వాహనాలజాతీయం

మద్రాసు, జనవరి 12: టూరిస్టు వాహనాలు నడిపే కాంట్రాక్టు వాహనాలను నడపడానికి తమిళనాడు ప్రభుత్వం ఒక పథకాన్ని సిద్ధం చేసింది. ఇంతవరకు ఈ వాహనాలను ప్రయివేటు పార్టీలు నడుపుతున్నారు. వీటిని ప్రయివేటు రాకుండా తొలగించి, ప్రభుత్వమే నిర్వహిస్తుంది. ప్రస్తుతం పార్టీల ఆధీనంలో 129 కాంట్రాక్టు వాహనాలు, టూరిస్టు వాహనాలు ఉన్నాయి.

ఈ మిలియాన్ గెజిట్‌లో ప్రకటిస్తూ, ఇందుకు అభ్యంతరాలు చెప్పుకోవలసినదిగా కోరారు. రోడ్డు రవాణా సంస్థ నిమిం 129 కాంట్రాక్టు వాహనాలు, టూరిస్టు వాహనాలు నడపవలసిందని, వీటి సంఖ్య 250కు పెంచదని గెజిట్‌లో పేర్కొన్నారు. ఈ వాహనాలు జిల్లా కేంద్రాలలోను, ఇతర ప్రధాన పర్యాటకాలలోను ఉంటాయి.

ప్రధాని నివాసం వద్దకు మౌనంగా ఊరేగింపు

న్యూఢిల్లీ, జనవరి 12: దేశంలో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు, నిత్యావసరాలకు అరికట్టవలసినదిగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనికోరుతూ నేడు వివిధ యువజన సంఘాలకు చెందిన 40 మంది ప్రతినిధులు ప్రధాని నివాస భవనంవద్దకు ఊరేగింపుగా వచ్చినంగా వెళ్లారు.

ఆయుర్వేద్ ఉద్యమం జాతీయ వ్యవస్థకు వసి, ప్రమాదకరమని పేర్కొంటున్న నిపుణ సిద్ధాన్త ప్రధాని నివాసంలో అధికారులు వారు అందజేశారు.

ఉత్పాదక శక్తి పూర్తి వినియోగానికి 75-76 వార్షిక ప్రణాళిక ప్రాధాన్యం

న్యూఢిల్లీ, జనవరి 12: ఇదివరకే ఏర్పాటు చేయబడిన ఉత్పత్తి సదుపాయాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి, పరిమిత వనరులలో మరింత సౌష్ఠవమైన ఉపాధిని కల్పించడానిక

విజయవాడ మునిసిపాలిటి — అప్పు దరఖాస్తు

బహిరంగ ప్రకటన

R. C. G 3–24578/74 dt. 11—1—1975

విజయవాడ మునిసిపల్ కవున్సిలు తేది 15—10—74 గల తీర్మానము నెం.760లో లు 11,88,000—00ం ఖర్చుతో విజయవాడ కస్తూరిబాయి పేటలో కస్తూరిబాయి పేట మురికివాడ నిర్మూలన పథకము క్రింద 108 బూ అంతస్థులతో కూడిన గృహ భాగములు కట్టుటకు పరిపాలనా సంబంధమయిన అనుమతిని విజయవాడ మునిసిపాలిటీకి మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వమువారినికోరుతూ తీర్మానించడమైనది. ఈపబ్బుతో కస్తూరిబాయిపేటకు డైరెక్టరు ఆఫ్ టవునుప్లానింగు వారిచే పరిశీలింపబడిన లేఅవుట్ టి. పి. నెం. 49/74 ప్రకారము 108 బహుళాంతస్థుల గృహభాగములు నిర్మించుటకు (మురికివాడల నిర్మూలన పథకము క్రింద) ఉద్దేశింపబడినది.

మునిసిపల్ పరిపాలనాశాఖ డైరెక్టరుగారు పై పథకము క్రింద రు 3,26,700/— లకు అప్పుదరఖాస్తును పంపించవలసినదిగా 24—12—74 తేదిగల ఆర్. ఓ. సి. నెం. 22352/74— 51 గల ఉత్తరములో కోరినారు. సదరు పథకమునకు రాష్ట్ర ప్రభుత్వము ఎంత రు 3,26,700/—లు అప్పు తీసుకొనే విషయములో విజయవాడ పౌరులకు ఎవరికైనము ఆక్షేపణలు ఉంటే, వాటిని కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసర్ నారికి లిఖిత పూర్వకముగా తేదీనుండి వారం రోజులలోగా దాఖలు చేసుకొనవచ్చును. గడువు తేదికి తర్వాతవచ్చు ఆక్షేపణలు పరిశీలించరు.

అప్పు దరఖాస్తు నమూనా

1	స్థానిక సంస్థ పేరు.	విజయవాడ మునిసిపాలిటీ.
2	ఏ కారణముగా అప్పు కావలసియున్నదో. . .	కస్తూరిబాయిపేటలో మురికి వాడల నిర్మూలన పథకము క్రింద 108 బహు అంతస్థులు గల గృహ భాగములు నిర్మించుటకు.
3	అందనా విలువ . . .	రు. 11,88,000—00
4	అప్పు తీసుకొనుటకు ఉద్దేశించిన మొత్తము	రు. 3, 26,700—00
5	ఏ సెక్యూరిటీ మీద అప్పు తీసుకొన ఉద్దేశించినది.	సాధారణ నిధులు.
6	ఏ చట్టం క్రింద సదరు నిధులు ఉన్నవి, నిర్వహింపబడుచున్నవి.	1965వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం.
7.	ఏ తేదికి అప్పు తీసుకొనునది.	31—3—1975 తేదీ.
8	వాయిదా పద్ధతుల క్రింద తీసుకొనదలచినచో, వాయిదా మొత్తము డబ్బు, మొదటి వాయిదా తీసుకొను తేది మరియు మన్ని సంవత్సరములలో ఇతర వాయిదాలు తీసుకొన ఉద్దేశించినది.	ప్రభుత్వము వారి నిర్ణయము మేరకు, సాధారణ షరతుల మీద.
9.	ఏ వడ్డీ రేటు మీద అప్పు తీసుకొన ఉద్దేశించినది.	సాధారణ షరతుల మీద.
10.	ఎన్ని వాయిదాలలో అప్పు తీసుకొనునది మరియు తిరిగి చెల్లించు విధానము.	సాధారణ షరతుల ననుసరించి.
11.	ప్రస్తుతమున్న మునిసిపాలిటీ యొక్క ఆర్థిక వివరములను తెల్పుతూ ఉన్న వివరములు, ఇంతకు ముందు వినియోగింపవలసిన మొత్తములు.	మునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

జి. వి. రావు,
కమీషనరు & స్పెషల్ ఆఫీసర్,
విజయవాడ మునిసిపాలిటీ.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. DS/W/BZA/27/74

ఈ క్రింది పనులకు విడివిడిగా సీలువేసిన పబ్లిక్ టెండర్లను 25—1—1975 సా. 3 గంటల వరకు ఈ క్రింది సంతకపుదారునిచే స్వీకరించబడును.

టెండరు నెంబరు	పని పేరు	సుమారు సరిమానం	సుమారు విలువ	ధరావత్తు
		రు.		రు.
411	గట్టిదైన, మన్నికైన 40 మి.మీ గేజి రాతి కంకరను సరఫరా చేసి లాట్లు కట్టుట.	24940 ఘ.మీ	7 లక్షలు	14000
(ఎ)	వీరవాసరం డిపో వద్ద దానిని భీమవరం—నర్సాపూరు సెక్షనులో బ్రాడ్‌గేజి ట్రాకుపైన సర్దుట. మరియు			
(బి)	భీమవరం—నర్సాపూరు మధ్య ట్రాకు పొడవున మరియు దానిని ట్రాకు మీదకు చేరవేసి, సర్దుబాటు చేయుట.			
412	గట్టిదైన, మన్నికైన 40 మి.మీ గేజి రాతి కంకరను ఆకివీడు డిపో వద్దకు సరఫరా చేసి లాట్లుకట్టుట దానిని ఆకివీడు భీమవరం బ్రాడ్‌గేజ్ ట్రాకు మీదకు చేరవేసి, సర్దుబాటు చేయుట.	7000 ఘ.మీ	3,77,000	9425
413	గట్టిదైన, మన్నికైన 40మి.మీ గేజి రాతి కంకరను నిడదవోలు డిపో వద్దకు సరఫరాచేసి లాట్లు కట్టుట. దానిని భీమవరం — నిడదవోలు బ్రాడ్‌గేజి ట్రాకు మీదకు చేరవేసి సర్దుబాటు చేయుట.	4000 ఘ.మీ	1,76,000	4400
414	ఎజయవాడ వంతెన నెం.787 ఏ, 787/బి. ల అప్రోచ్ నిర్మాణము (స్కైవేపర్ బ్రిడ్జి). సైడ్ స్లోప్స్ నిర్మాణము.		1,69,000	4225

[4 బిడ్డలు మాత్రము]

టెండరు ఫారములు ఒకటికి రు. 10—00పంపున చెల్లించి (పది రూపాయిలుమాత్రం) డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్ బ్రాంచి) దా.మ.రైల్వే, విజయవాడ వారి ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ఫారములు పోస్టుద్వారా పొందదలచినవారు రు 12 (పన్నెండు రూపాయలు మాత్రం) ఒక్కొక్క ఫారమునకు చెల్లించవలెను. టెండరు ఫారములు ఖరీదును డివిజనల్ క్యాషియర్ (పే,) జ.మ. రైల్వే, విజయవాడ లేక డిప్ క్యాషియర్, సికింద్రాబాద్ లేక డ.మ. రైల్వేకు చెందిన ఏ స్టేషనుమాస్టరుకైనను చెల్లించి, రసీదును టెండరు ఫారముల కొరకు లభ్యర్థన పత్రమునకు జతపర్చి పై తెలిపిన ఆఫీసులో దాఖలు చేయవలెను. టెండరు ఫారములు ఎరిదు విరిగి యివ్వబడదు.

1	టెండరు ఫారములు జారీ చేయుటకు ఆఖరు తేది	23—1—1975
	పోస్టు ద్వారా	18—1—1975
2	ధరావతు చెల్లించుటకు ఆఖరుతేది	24—1—75
3	టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరుతేది	25—1—75 సా. 3 గం.
4	టెండర్లు చెలువబడు తేది సమయము	25—1—75 సా. 3—30 గం.

డివిజనల్ సూపరింటెండెంట్,
విజయవాడ.

Pub 331/74—75

తెగుళ్లబారినుంచి పంటలను రక్షించే కృషికి 5వ ప్రణాళికలో ప్రాధాన్యం: జగజీవన్ రావ్ వివరణ

హైదరాబాద్, జనవరి 12: మానవుని మనుగడకానవరలయిన ఆహారం, వస్త్రాల ఉత్పత్తి విషయంలో గణనీయమయిన పురోగతిని సాధించినప్పటికీ, రసాయన ఎరువులను ధారాళంగా వినియోగించడానికి సంబంధించిన కొత్త సాంకేతిక పద్ధతులను వేగంగా అవలంబించడం మూలంగా ముఖ్యంగా పంట రక్షణ రంగంలో పెక్కు కొత్త సమస్యలు ఉత్పన్నమయినవని కేంద్ర వ్యవసాయ, నీటిపారుదల శాఖామంత్రి శ్రీ జగజీవన్‌రామ్ విన్న వించారు.

రాజేంద్రనగర్‌లో కేంద్ర పంటరక్షణ శిక్షణ సంస్థ భవనాలకు శ్రీ జగజీవన్‌రామ్ శంకుస్థాపన చేస్తూ కడపట ప్రణాళికలో మొలి రకం నిత్తనాలు, ఎరువులు, నీరు సరఫరాకు లభ్యధిక ప్రాధాన్యం యిచ్చామన్నారు. పంట రక్షణకు చాలా తక్కువ ప్రాముఖ్యం యివ్వబడిందన్నారు. క్రిమి కీటకాలనుంచి, తెగుళ్లనుంచి, కలుపు మొక్కల బారినుంచి పంటలను రక్షించుకోడానికి అయిదవ ప్రణాళికలో మరింత ఎక్కువ కృషి జరుగవలసి వున్నదని ఆయన చెప్పారు.

చీడల నివారణకు రసాయనిక పద్ధతులను అవలంబించడానికే విస్తరణ కార్యకర్తలు ఈ నాడు ప్రాముఖ్యం యిస్తున్నారని రసాయనాల మీద పూర్తిగా ఆధారపడడం వల్ల ప్రపంచంలో పలు చోట్ల ఆందోళన కరమయిన సమస్యలు ఉత్పన్న మయినవని ఆయన అన్నారు. అలా కాకుండా చీడల నివారణకు యితర మయిన పద్ధతులను అవలంబించడం గురించి ఆలోచించవలసిన సమయం యిప్పుడు ఆసన్నమయినదని ఆయన తెలిపారు.

ఈ నాడు దేశంలో పండుకు పైగా రసాయనాలు వాడబడుతున్నాయని, యింటిలో 42 రకాలు దేశంలోనే తయారవుతున్నాయని, రానున్న రెండు మూడేండ్లలో పురి 8 రకాల క్రిమి సంహారక అవుషధాలు ఉత్పత్తి కాగలవని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

హెక్టరులబడి రకాల వాడకంతో కొత్త రకం పంట తెగుళ్ళు కూడా వస్తున్నాయని చెబుతూ ఆయన కొన్ని సందర్భాలను ఉటంకించారు.

సభకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు. కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ టి. పి. సింగ్ నివేదిక సమర్పించారు.

దేశాన్ని బలహీన పరచడానికి ప్రతిపక్షాల యత్నం: శ్రీమతి గాంధి విమర్శ

మంగళూరు, జనవరి 12 : దేశాన్ని బలహీనపరచడానికి ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నవని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విమర్శించారు.

నిన్న ఇక్కడ జరిగిన పెద్దబహిరంగసభలో ఆమె మాట్లాడుతూ, వ్యక్తులు, గ్రూపులు రాజకీయ పార్టీలు కలసి దేశంలోని ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని అవకాశంగా తీసుకుని, దీన్ని మరింత క్లిష్టం చేయడానికి ప్రయత్నిస్తున్నవని అన్నారు.

ఆందోళనలన్ను, విమర్శల పట్ల ప్రపంచంలో ఏ ప్రభుత్వంకంటే కూడా తమ ప్రభుత్వం వోర్పుతో వ్యవహరిస్తున్నదని, కాని ఇలాంటి ఆందోళనలవల్ల దేశం బలపడుతుందో బలహీనపడుతుందో ప్రజలే ఆలోచించుకోవాలని ఆమె అన్నారు.

కొన్ని పార్టీలవారు ప్రజలవద్దకు వెళ్లి ప్రభుత్వానికి లేని ధాన్యం ఇవ్వవద్దని, ధాన్యాన్ని మార్కెట్‌కు సరఫరా చేయవద్దని రైతులకు దుర్బోధ చేస్తున్నారని, మరో ప్రక్క మార్కెట్లలో ఆహార ధాన్యాలు లేవంటూ వారాలందోళనలు చేస్తున్నారని శ్రీమతి గాంధి విమర్శించారు.

బంగ్లాదేశ్ విముక్తి, శాంతి కోసం అణు పరీక్ష ఈ రెండు పరిణామాలు మన దేశానికి మంచి భవిష్యత్తు కలదని తెలుపుతున్నవని, కాని మన దేశం చాలా బలహీనంగా ఉన్నదని బయటి ప్రపంచానికి మనదేశం బలహీనంగా ఉన్నట్లు చూపడానికి ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నవని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

నర్సాపురంలో గ్రామాధికారుల రికార్డుల అప్పగింత

నర్సాపురం, జనవరి 12 : నర్సాపురం తాలూకా గ్రామోద్యోగులు తమ రికార్డులను నిన్న సాయంకాలం తాలూకా ఆఫీసు వద్దతాసిల్దారు శ్రీ సి. మోహనరావుకు అప్పగించారు. సమ్మె నోటీసును కూడా అధికారులకు అందజేశారు.

ఈ తాలూకాలో గల 8 ఫిర్కాలలో 29 గ్రామాలు ఉన్నాయి. 116 మంది కరణాలు, 90 మంది మునసబులు 270 మందినౌకర్లు 7వ తేదీ నుంచి సమ్మె చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామాధికారుల సంఘం తాలూకా అధ్యక్షుడు మన్నే రామారావు నౌకర్లు, సంఘం అధ్యక్షుడు శ్రీ చుండూరు వెంకన్న నాయకత్వం వహిస్తారు. (స్వ. వి)

భారత్, పాక్ లమధ్య నౌకా యాన పునరుద్ధరణపై ఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, జనవరి12:భారత్, పాకిస్తాన్‌ల మధ్య నౌకా యాన సర్వీసుల పునరుద్ధరణపై నిన్న ఇక్కడ సంభాషణలు ప్రారంభమైనవి. ఈ సర్వీసులు 1965 లో యుద్ధం జరిగినప్పుడు నిలిచి పోయినవి.

మన సంభాషణలు సుహృద్భావ పూర్వకంగాను, నిర్మాణాత్మకంగాను కలవని పాక్ ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ కె. టి. కిద్వాయ్ పత్రికల వారితో చెప్పారు.

భారత ప్రతినిధి వర్గానికి నౌకా వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ ఎం. రామకృష్ణయ్య నాయకత్వం వహించారు.

ఉభయ దేశాల మధ్య రాకపోకలు జరిపే నౌకలలో ప్రత్తి, ఇంజనీరింగు సామగ్రి, జనపనార వస్తువులు, కాకిరాయి, రైల్వే సామగ్రి, తేయాకు రవాణా చేయాలని ఈ చర్చలలో అంగీకరించారు.

సి. పి. ఐ. ప్రధాన కార్యాలయం తాత్కాలికంగా విజయవాడకు మార్పు

విజయవాడ, జనవరి 12: సి. పి. ఐ. పదవ మహాసభ ఈ నెల 27 వ తేదీ నుంచి ఇక్కడ ప్రారంభమవుతున్న దృష్ట్యా, సి. పి. ఐ. ప్రధాన కార్యాలయాన్ని తాత్కాలికంగా ఢిల్లీనుంచి విజయవాడకు బదిలీ చేశారు.

మహాసభలకు ముందు పార్టీ జాతీయ సమితి 25, 26 తేదీలలో ఇక్కడ సమావేశమవుతుంది.

ఈ మహాసభలకు విదేశాలనుంచి 35 సౌభ్రాతృ ప్రతినిధివర్గాలు హాజరవుతున్నవని ఆహ్వాన సంఘం వారు ప్రకటించారు.

మహాసభలు ఏర్పాటు చేసే ప్రాంతంలో 'భవాని షెడ్' పేర నిర్మాణ కార్యక్రమం జాతీయ సమితి కార్యదర్శి శ్రీ ఎస్. రాజశేఖరరెడ్డి అధ్యక్షతన 17 వ తేదీ నుంచి ప్రారంభించబడుతున్నది.

దుర్యోధననాయుడు, హరికృష్ణచౌదరి మృతికి లక్ష్మణదాస్ సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 12 : పంచాయితీ రాజ్య శాఖా మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ కాంగ్రెస్ కార్యకర్తలు అయిన శ్రీ జొన్నా దుర్యోధననాయుడు, శ్రీ కొల్లి హరికృష్ణచౌదరి అకాల మరణానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

దీరిద్దరూ స్వాతంత్ర్య యోధులు, నిజమైన ప్రజా సేవకులనీ, వీరి మృతి శ్రీకాకుళం జిల్లాకు తీరని లోటనీ మంత్రి పేర్కొన్నారు.

పంజాబ్ లో 'గోధుమ కుంభకోణం:' విధాన సభలో అల్లరి

చండీఘర్, జనవరి 12: పంజాబ్ విధాన సభలో విపక్ష అరగంట సేపు గందరగోళం జరిగింది.

గోధుమ కుంభకోణం కేసు గురించి అకాలీదల్ ప్రతిపాదించదలచిన వాయిదా తీర్మానాన్ని సభాపతి తోసిపుచ్చినందుకు నిరసనగా ప్రతిపక్షమైన అకాలీదల్ సభ్యులు వాకౌట్ చేశారు.

కొన్ని కార్పొరేటివ్ సంస్థలకు, మిల్లు యజమానులకు , వ్యక్తులకు ఇతరరాష్ట్రాలకు గోధుమ ఎగుమతి చేయడానికి పర్మిటు ఇవ్వడంలో కొన్ని లక్షలరూపాయలు తీసుకున్నట్లు ఆరోపణలు కలవని శ్రీ సూర్జిత్ సింగ్ బర్నాలా, జస్వీందర్‌సింగ్ బ్రార్‌లు ఆరోపించారు.

ఒక సీనియర్ కేంద్రమంత్రి గారి కోడలికి ఈ కుంభకోణంతో సంబంధం కలదని, ఇది దిగుమతి లైసెన్సుల కుంభకోణం కంటే లీవ్రమైనదని వారు అన్నారు.

ఆందోళనలవల్ల సమస్యలు పరిష్కారం కావు : ప్రధాని ఉద్ఘాటన

మంగుళూరు, జనవరి 12 : మంగళూరులో కొత్త హార్బరుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న శంఖుస్థాపనం చేశారు. ప్రారంభోత్సవం జరిపారు. దీని నిర్మాణానికి రు 30 కోట్లు ఖర్చు అయింది.

ఈ పోడరేవు రెండు దశలలో అభివృద్ధి చేయబడుతున్నదని మొదటి దశలో ఇక్కడ నెలకొల్పే ఎరువుల ఫ్యాక్టరీకి, రెండవదశలో కుద్రేముఖ్ కాకిరాయి గనులకు ఈ రేవు ఉపయోగ పడగలదని ఆమె చెప్పారు.

సంయుక్తంగా నౌకా సర్వీసుల నిర్వహణకు ఇరాన్‌తో భారత్ ఒప్పందం కుదుర్చుకున్నదని ఆమె తెలిపారు.

చమురు సంక్షోభంవల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ క్లిష్ట దశలో పడిందని, దీనిప్రభావం మన దేశంమీద కూడా పడినదని, అయితే మనం ఎంతో జాగ్రత్తతో మన ఆర్థిక విధానాలను అమలు జరుపుతున్నామని ప్రధాని పేర్కొన్నారు.

పరిఅయిన ప్రణాళికా విధానం ద్వారాను, ఉత్పత్తుల అభివృద్ధి ద్వారాను దేశ సమస్యలు పరిష్కారం కాగలవని ఆమె అన్నారు.

అన్ని అభివృద్ధి కార్యక్రమాల అమలు విజయానికి ప్రజల సహకారం అవసరమని ఆందోళనలు ఏ సమస్యనూ పరిష్కరించజాలవని, ప్రజల శక్తియుక్తులను పెడత్రోవ పట్టించడానికి ఈ ఆందోళనలు ఉపకరిస్తాయని ఆమె పేర్కొన్నారు.

ఇంటికప్పు కూలి ఆర్గురి మృతి

న్యూఢిల్లీ, జనవరి 12: దక్షిణ ఢిల్లీలో 22 మంది కార్మికులు ఒక యింటిలోపల భాగాన్ని మరమ్మతు చేస్తుండగా పైకప్పు కూలి వారి మీద పడిపోయింది. ఆర్గురు కార్మికులు మరణించారు. మరో ఆర్గురు ఆసుపత్రి పాలయినారు.

విజయవాడలో అక్కుళ్ళు, మసూరి బియ్యం ధరలు

విజయవాడ, జనవరి 12 : విజయవాడ ప్రజలకు అక్కుళ్ళు బియ్యాన్ని క్వింటాల్‌కు రు150లకు, మసూరి బియ్యాన్ని క్వింటాల్‌కు రు 160 లకు విక్రయించడానికి మిల్లర్లు, బియ్యం వర్తకులు స్వచ్ఛందంగా అంగీకరించారు. మొన్న బందరులో జరిగిన ఒక సమావేశంలో ఈ మేరకు నిర్ణయం జరిగినట్లు ధాన్యం కొనుగోలు సహాయ అధికారి తెలియజేస్తున్నారు.

జనవరి 14 నుంచి కేంద్ర సిబ్బంది ప్రత్యక్ష చర్య

న్యూఢిల్లీ, జనవరి 12 : కరువుభత్యం సమస్యపై జనవరి 14 నుంచి దేశవ్యాప్తంగా ప్రత్యక్ష చర్యకు దిగాలని కేంద్ర ప్రభుత్వోద్యోగులు సంకల్పించుకొన్నారు.

శ్రీ ఎస్. ఎం. జెనర్జీ (ఎం. పి) అధ్యక్షతన నిన్న ఇక్కడ సమావేశమయిన కేంద్ర సిబ్బంది సమాఖ్య ప్రతినిధులు ఈ మేరకు నిర్ణయం తీసుకొన్నారు.

జనవరి 14 నుంచి 48 గంటలపాటు నిరాహారదీక్ష జరుపుతారు.

జనవరి 18 నుంచి నిరవధికంగా నిరాహారదీక్షలుచేస్తారు. జనవరి 20 నుంచి నిజంగా పనిచేయకుండా పని లేదా మంటకొడిగా పని ఉద్యమాన్ని చేపడతారు. జనవరి 22వ దేశవ్యాప్త సామూహిక నిరాహారదీక్షలు, ప్రదర్శనలు నిర్వహిస్తారు.

కరువుభత్యం వాయిదాల మొత్తం చెల్లింపు

బాలకాండం

యామినీపాలపన్నాభట్టాచారి

12 వ సర్గ

పుత్రార్థం హయమేధేన
యజ్యా మీతి మతిర్మమ
తదహం యజ్ఞమి మిచ్ఛామి
హయమేధేన కర్మణా 9
ఋషి పుత్ర ప్రభావేణ
కామాన్ ప్రాప్స్యామి చాప్యహం

ఇచ్ఛామి పలరం నాతో తెగి పోకుండా పుత్ర సంతతి కోసం అశ్వమేధం చెయ్యాలనే కోరికతో ఉన్నాను. దానికి మీ ఆశీస్సు అనుమతి యీ ఋష్యశృంగ మహామునిని మహితుతోడ్డితే నా కోర్కెలు పండుతాయని గాఢ విశ్వాసముతో ఉన్నాను.

తమ్రాధ్యేతి తద్వ్యాయం
బ్రాహ్మణాః ప్రత్యపూజయదో 10
వసిష్ఠ సమాఖా స్పర్శ్యే
పార్థివస్య ముఖాచ్ఛుతం

అలా దశరథుని నోట వచ్చిన మాటమీద వసిష్ఠాది బ్రాహ్మణులందరూ మంచిది. అలాగే కానీ! అని ఏక ముఖంగా అన్నారు.

ఋష్యశృంగ పురోగాశ్చ
ప్రత్యూచు ర్నృపతిం తదా 11
సంభారా స్సంభ్రియంతాంలే
తురగశ్చ విముచ్యతాం
సరయ్వా శ్చోత్తరే తీరే
యజ్ఞభూమి ర్విధీయతామ్ 12

సరయూ నది ఉత్తరపు గట్టున యజ్ఞశాల వేయుండు. యజ్ఞానికి కావలసిన సామాగ్రి సమకూర్చు. గుర్రాన్ని విడిచి పెట్టు. అని ఋష్యశృంగుని మొదలగా ఋత్విజులందరూ అశ్వమేధానికి సంబంధించి దశరథునితో తమ సమ్మతి తెలిపారు.

సర్వథా ప్రాప్స్య సే పుత్రాన్
చతురోమిత విక్రమాన్
యస్య తే ధార్మికా బుద్ధి
రియం పుత్రార్థ మాగతా 13

అశ్వమేధ యాగ ఫలముగా సర్వసమర్థులైన పరాక్రమధనులు నలుగురు కొడుకులు జన్మిస్తారు. పుత్ర సంతతికై నీవా ధర్మ బుద్ధి కలగడం మెచ్చదగినది. అని వరమిచ్చినట్టు అన్నారు.

(సశేషం)

దుర్యోధననాయుడు, హరికృష్ణచౌదరి మృతికి లక్ష్మణదాస్ సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 12 : పంచాయితీ రాజ్య శాఖా మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ కాంగ్రెస్ కార్యకర్తలు అయిన శ్రీ జొన్నా దుర్యోధననాయుడు, శ్రీ కొల్లి హరికృష్ణచౌదరి అకాల మరణానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

దీరిద్దరూ స్వాతంత్ర్య యోధులు, నిజమైన ప్రజా సేవకులనీ, వీరి మృతి శ్రీకాకుళం జిల్లాకు తీరని లోటనీ మంత్రి పేర్కొన్నారు.

డాక్టరు కబుర్లు

మార్పుచెందే సామాజిక వ్యవస్థ: వైద్యసదుపాయాల ఏర్పాట్లు

గత కొన్ని వారాలుగా, వైద్య సదుపాయాల విషయాలను వివరిస్తూ, వాటిని ప్రజలకు అందజేయటంలోని అవసరకత, అవసరమయిన మార్పులు మొదలయిన వాటిని గురించి ప్రస్తావించాను.

అందరూ, ఎదురుచూస్తూ ఉన్నా లేక అశిస్తూ ఉన్న "మార్పు" లేక "విప్లవం"మన ప్రస్తుత సామాజిక వ్యవస్థలో ఏర్పడితే, అటువంటి పరిస్థితిలో మనవారు గమనించవలసిన వాటిని గురించి పరిశీలిద్దాము.

ఆరోగ్య పథకాలకు మాత్రం, ధనప్రయోజనం చెచ్చించడం మిగిలిన అన్ని పైపులా సమాజిక పరిస్థితి మెరుగు పడినప్పుడే సఫలీకృత మవుతుంది. ఆరోగ్య సంబంధ పథకాలు మాత్రం నోటికి ఆహారం, కట్టుకొనే దానికి బట్ట సంపాదించలేవు. కాని, అన్ని విధాలు ప్రజలు పరిస్థితి "మెరుగు"పడి వారి ఆర్థిక వ్యవస్థ కూడా మనం ఆశించ తగినట్లుగా వృద్ధి చెందితే 'ఆరోగ్యం' కొరకే ఎక్కువగా ప్రయాస పడనవసరంలేదు.

ఆరోగ్యంగా ఉండాలనేది— విశాల దృక్పథంతో ఆలోచిస్తే— అన్ని విధాలా సంతోషంగా జీవించటానికేగదా ! కాబట్టి ఏ ప్రణాళికా పథకాలైనా, మన ప్రజలకు కనీసావసరాలను తీర్చేవిగా ఉంటేనే— వివిధ పథకాలు— అవి ఆరోగ్యానికి సంబంధించినవైనాసరే లేక ఇతర పథకాలకు చెందినవైనాసరే, అర్థవంతమవుతాయి.

ఆరోగ్య పథకాలను, సామాజిక అభివృద్ధి పథకాల నుంచి వేరుచేసి చూడటంవలననే ప్రస్తుతం మనలో ఉన్న లోటు అంటే అతిశయోక్తిగాని, అసహజంగాని కాదుగా !

ఒక ఉదాహరణ తెలిపితే నేను చెప్పదలచుకొన్నది అర్థమవుతుంది.

ఒక మలేరియారోగి ఉంటే, అతనికి 'మందులు—మాకులు' చేసి ఏదో విధంగా సమయం చేయగలం. కాని, అతనికి ఇతరత్రాగాలు గాని, లేక ఆహారం, ఉండటానికి కనీస వసతులు ఉంటాయని నమ్మకమేమిటి? ఆరోగ్య సంబంధమైన మెరుగుదల ఆర్థికాభివృద్ధికి ఎంతో అవసరం అని ప్రపంచ ఆరోగ్యసంస్థ 1967వ సం.లో నిరూపించింది.

నానాటికీ వృద్ధి చెందుతున్న పారిశ్రామిక సాంకేతిక, విజ్ఞానయుగంలో, నాగరికతచిందులు త్రొక్కుటం చాలా సహజమేకదా ! ఎక్కువగా లభిస్తున్న విరామ సమయం, కొందరికి మాత్రం లభిస్తున్న ఆర్థిక సదుపాయం—ఈ నాగరికత పేరిట, సమాజం పాత నిబంధనలను కోల్పోయి క్రొత్తవాటిని తప్పనిసరిగా అవలంబించాల్సి వస్తున్నది.

ఇలా మారుతున్న వ్యవస్థలో, గ్రామాల నుంచి ప్రజలు, ఇదివరలో తమకు చెందిన భూములు మొదలయినవి అప్పులు తీర్చటానికి పోగా, ఏదో కొంత మిగిలితే, దానిని తెగనమ్మి పట్టణాలకు వచ్చి ఉద్యోగాన్వేషణకై పట్టణాలకు తరలి వెళ్లటం జరుగుతున్నది. ఇలా పలువురు చేరటంవల్ల పట్టణాల విస్తరణ, జనాభా పెరుగుతూ వస్తూ ఉంది—నేటివరకు కూడా !

ఇలా పెరుగుతున్నందువల్ల పట్టణాల ప్రజలకు గ్రామాల మీద పడటం వల్ల కొన్ని అనివార్య కారణాలమూలంగా "నాగరికత" అనబడే విపత్తులు, పల్లె ప్రాంతాలకు చేరుకోవటం జరుగుతుంది. అక్కడి నుండి అటు పూర్తిగా పట్టణం పైపుగా కాక, ఇటు పల్లె ప్రాంతాల పాత విలువలుగాక, ఒక విధమైన విక్షిప్త కలుషిత వాతావరణంలో మన సంతతి పెరుగుతున్నందువల్ల ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, కొన్ని మార్పులు చేయవలసి ఉంటుంది— ప్రణాళికలను తయారు చేసే సమయంలో.

ఇదివరకే చెప్పినట్లుగా వైద్య సంబంధ విషయాలలో ప్రణాళికలలో కూడా ఈ విధమైన మార్పులు, చేర్పులు గమనించాలి.

వీటిని గురించి రాబోయే వారాలలో చర్చిస్తాను.

—డా. కె. వెంకటేశ్వరరావు

నక్షత్రఫలం

13-1-1975 సోమవారం

శక సం. 1896 పుష్యమాసం 23

* మేషం:— ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఆరోగ్యం బాగుంటుంది. పుణ్య కార్యాలు చేస్తారు.
* వృషభం:— మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది. రాదనుకున్న డబ్బు సమయానికి అందుతుంది.
* మిథునం:— సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆరోగ్యం బాగుండదు. అనవసరమైన వ్యయం చేస్తారు.
* కర్కాటకం:— మీ ప్రయత్నాలు లాభదాయకంగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.
* సింహం:— అనవసరమైన సందేహాలు కలుగుతాయి. కోర్కె వ్యవహారాల్లో క్రమకుగురి కాగలరు.
* కన్య:— స్వల్ప వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. విలాస వస్తువులు కొంటారు.
* తుల:— ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. బంధువుల వ్యవహారాలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.
* వృశ్చికం:— రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభించగలవు.
* ధనుస్సు:— ఇతరులతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.
* మకరం:— మీ కార్యక్రమాలు బాగుంటాయి. అలంకార వస్తువులు కొంటారు. ఆరోగ్యం బాగుంటుంది.
